ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.08.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ఖేలో ఇండియా డైలాగ్'నుద్దేశించి ప్రసంగిస్తారు.
2. భారతీయ రైల్వే వ్యవస్థ అధిక రద్దీ కలిగిన రైల్వే మార్గాలన్నింటినీ నాలుగు లైన్లుగా మార్చే దిశగా అడుగులు వేస్తోందని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.
3. మధ్య నేపాల్‌ను నిన్న భారీ ఆకస్మిక వరద ముంచెత్తడంతో దాదాపు 160 మంది ప్రాణాలు కోల్పోయారు.
4. బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, కేరళ, దేశ ఈశాన్య ప్రాంతాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------------------------------

**PM-KHELO INDIA DIALOGUE**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ఖేలో ఇండియా డైలాగ్'నుద్దేశించి ప్రసంగిస్తారు. జాతీయ క్రీడా దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా 'మేరా యువ భారత్' ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని ప్రతి జిల్లాలో రెండు కళాశాలల్లో యువత భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరగుతుంది. ఇది క్రీడలు, యువ నాయకత్వం, ప్రజల బాధ్యత, స్వచ్ఛంద సేవ, ఫిట్‌నెస్, దేశ నిర్మాణాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. భారతదేశ యువజన, క్రీడా వ్యవస్థపై సాగుతున్న చర్చలలో వారి ఆలోచనలు, దృక్పథాలు భాగమయ్యేలా ఇది తోడ్పడుతుంది. క్రీడలపై ఆసక్తి ఉన్న యువతకు, ప్రముఖ అథ్లెట్లు, పతక విజేతలకు మధ్య ప్రత్యక్ష సంభాషణ జరగడం విశేషం. ఇందులో పాల్గొనే యువత తమ స్వంత ఆలోచనలు, దృక్పథాలు, ఆకాంక్షలను

వ్యక్తపరచడానికి 'యువ సంవాద్' ఈ కార్యక్రమంలో ప్రధానాంశంగా ఉంటుంది. క్రీడలు, ఒలింపిక్ ఆకాంక్షలు, యువ నాయకత్వం, వికసిత్ భారత్, నషా ముక్త్ యువా అనే ఐదు ప్రధాన ఇతివృత్తాల చుట్టూ ఈ చర్చా వేదిక రూపుదిద్దుకుంది.

**NSD**

-----------------------------

**VAISHNAW-TRAIN ROUTES**

భారతీయ రైల్వే వ్యవస్థ అధిక రద్దీ కలిగిన రైల్వే మార్గాలన్నింటినీ నాలుగు లైన్లుగా మార్చే దిశగా అడుగులు వేస్తోందని రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. దేశంలోని మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో దాదాపు 11 వేల కిలోమీటర్ల పరిధిలోని ఏడు అధిక రద్దీ మార్గాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఢిల్లీ-హౌరా, హౌరా-చెన్నై, చెన్నై-ముంబై, ముంబై-ఢిల్లీ, ఢిల్లీ-చెన్నై, ముంబై-హౌరా, ఢిల్లీ-గౌహతి అనేవి ఆ ఏడు రద్దీ మార్గాలు. ఈ మార్గాలు మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో 16 శాతం విస్తీర్ణాన్ని కలిగి ఉండగా, సుమారు 41 శాతం రైల్వే ట్రాఫిక్‌ను నిర్వహిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఇది నెట్‌వర్క్ అంతటా మరింత సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రయాణీకుల, సరుకు రవాణా భవిష్యత్తు వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన తెలిపారు.

**NSD**

-----------------------------

**PRALHAD JOSHI- MEETING**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి న్యూఢిల్లీలో ఉన్నత విద్యా శాఖ అలాగే పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. గతంలో జారీ చేసిన ఆదేశాల పురోగతిని సమీక్షించడానికి, కొనసాగుతున్న కార్యక్రమాల అమలును ఈ సమావేశంలో సమీక్షించారు. ప్రతి స్థాయిలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై నిరంతరం

దృష్టి సారిస్తూ, పనులను సకాలంలో పూర్తి చేయడం, సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రహ్లాద్ జోషి అన్నారు.

**NSD**

**------------------------------**

**GUJ - AMIT SHAH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్‌లో పర్యటిస్తారు. అమ్రేలీ జిల్లాలోని 'హేత్ ని హవేలీ' సరస్సును ప్రారంభిస్తారు. గుజరాత్ విద్యాపీఠం 72వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. అహ్మదాబాద్‌లో జరగనున్న ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడల ఏర్పాట్లపై సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. థాల్‌తేజ్‌లో ఆర్‌వి పటేల్ ఫార్మినోవా అవార్డ్స్ 2026 కార్యక్రమానికి హాజరవుతారు.

**NSD**

**------------------------------**

**PM-JAYANT SINGH**

కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నైపుణ్య పోటీలు, ఫలితాల ఆధారిత ఆర్థిక సహాయం, వ్యవసాయం సహా పలు అంశాలపై ప్రధానమంత్రితో జయంత్ సింగ్  చర్చించారు. సమస్యల పరిష్కారాలు, విధానపరమైన అంశాలపై సృజనాత్మకంగా ఆలోచించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించినట్లు సామాజిక మాధ్యమ వేదికగా జయంత్ సింగ్ తెలిపారు.

**NSD**

**------------------------------**

**REV. MORN. NEPAL FLOOD**

నేపాల్‌లో నిన్న - మధ్య నేపాల్‌ను భారీ ఆకస్మిక వరద ముంచెత్తడంతో దాదాపు 160 మంది ప్రాణాలు కోల్పోయారు. 133 మంది భారతీయులతో సహా 750 మందికి పైగా ఆచూకీ గల్లంతైంది. టిబెట్‌లో ఉద్భవించిన ఈ వరద అనేక పట్టణాలు, గ్రామాలను ధ్వంసం చేసింది. టిబెట్ ప్రాంతంలో ఉదయం 8 గంటల 37 నిమిషాలకు భూకంపం సంభవించిందని, ఆ తర్వాత

మూడు నిమిషాలకే ఆకస్మిక వరదలు సంభవించినట్లు నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు. భూ ప్రకంపనల కారణంగా హిమానీనదం కరిగిపోయి ఈ వరదలకు కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు. నేపాల్-టిబెట్ సరిహద్దు వెంబడి ఉన్న లెండే నది ఉప్పొంగడం, కొండచరియలు విరిగిపడటం వల్ల, రసువా జిల్లాలోని సరిహద్దు పట్టణమైన తిమురేలో భోటే కోషి మీదుగా ఈ భారీ వరద త్రిశూలి నదిలోకి ప్రవేశించినట్లు నేపాల్ జాతీయ విపత్తు రక్షణ సహాయ నిర్వహణ సంస్థ తెలిపింది. రాజధాని కాట్మండు నుండి దాదాపు 200 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న నవాకోట్, చిత్రావన్, గోర్ఖా, తనాహు, నవల్‌పరాసి వంటి ఇతర జిల్లాలకు నదీ ప్రవాహం వ్యాపించింది.

**NSD**

**------------------------------**

**PREZ- VP -NEPAL**

నేపాల్ లో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం సంభవించడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఆ దేశ ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విపత్తు ప్రభావిత బాధితుల కోసం నేపాల్ ప్రభుత్వం చేపట్టే సహాయ, రక్షణ చర్యలకు భారత్ మద్దతునిచ్చేందుకు సిద్ధంగా ఉందని ముర్ము పేర్కొన్నారు. ఈ ఆకస్మిక వరదల పట్ల ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

**NSD**

**------------------------------**

**PM MODI-NEPAL PM**

నేపాల్‌లో వరదల కారణంగా సంభవించిన ప్రాణనష్టంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాని బాలేంద్ర షా తో ఫోన్ లో మాట్లాడి తన సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత ప్రజలు - నేపాల్ ప్రజలకు సంఘీభావంగా నిలుస్తారని పేర్కొన్నారు. నేపాల్‌కు సాధ్యమైన

అన్ని మానవతా సహాయాలను అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. సహాయ, రక్షణ చర్యలపై భారత్ నిరంతరం సమన్వయం చేసుకుంటుందని ప్రధానమంత్రి వెల్లడించారు.

**NSD**

------------------------------

**BIHAR HIGH ALERT - FLOODS**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలు, గండక్ నదిలో నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉన్నందువల్ల బీహార్ ప్రభుత్వం వరదల ముందస్తు సన్నద్ధతను ముమ్మరం చేసింది. రాష్ట్రంలోని ఆరు జిల్లాలు పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, గోపాల్‌గంజ్, సరన్, ముజఫర్‌పూర్, వైశాలిలలో గండక్ నదీ పరివాహక ప్రాంతంపై ప్రత్యేక నిఘా ఉంచారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సీతామఢి, షెయోహర్, ఇతర జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

పశ్చిమ చంపారన్‌లోని బగాహా, వైశాలి జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచించారు. గండక్ నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున గోపాల్‌గంజ్, బెట్టియాలో NDRF బృందాలను మోహరించారు.

**NSD**

------------------------------

**IMD WEATHER**

బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, కేరళ, మాహే, పశ్చిమ బెంగాల్, దేశ ఈశాన్య ప్రాంతాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ ఉత్తరప్రదేశ్, వాయువ్య మధ్యప్రదేశ్ ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ యాదవ్ తెలిపారు. అంతేకాకుండా, రానున్న రెండు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్

ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**-----------------------------**

**BJP-CONGRESS**

మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీకి కేవలం ఒక ఎన్నికల నినాదం మాత్రమేనని బీజేపీ విమర్శించింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక పత్రికా సమావేశంలో బీజేపీ నాయకురాలు బాన్సురీ స్వరాజ్ మాట్లాడుతూ, మహిళా సాధికారత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో నారీ శక్తి వందన అధినియమ్‌ను ప్రవేశపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకించి, సభలో దాని ఆమోదాన్ని అడ్డుకుందని ఆమె ఆరోపించారు.

**NSD**

**-----------------------------**

**TRIPTI** **MP-I**
**27.08.2026**

**PM-KHELO INDIA DIALOGUE**

Prime Minister Narendra Modi will address Khelo India Dialogue through video conferencing today. The Programme is organized as part of the National Sports Day 2026 celebrations by Mera Yuva Bharat (MY Bharat). It will be conducted across the country with participation of youth at two colleges in every district across States and Union Territories. It will bring together sports, youth leadership, civic responsibility, volunteering, fitness and nation-building on a common platform. The dialogue will provide a direct channel for young people to engage with the country's sporting ambitions, while ensuring that their ideas and perspectives become part of the continuing conversation on India's youth and sports ecosystem.

A major feature of the initiative will be direct interaction between youth having interest in sports and leading Indian athletes and medal

winners. A central feature of the programme will be Yuva Samvaad where Young participants will be invited to articulate their own ideas, perspectives and aspirations. The dialogue will be structured around five themes, including Sports, Olympic Aspirations, Youth Leadership, Viksit Bharat and Nasha Mukt Yuva.

Our correspondent reports, the Khelo India Dialogue is being held in line with the Prime Minister Narendra Modi's vision of building a fit, disciplined and sporting nation and placing the aspirations of youth at the centre of the national development agenda.

<<>> **CB/ PRIYA/1039HRS**

**SANJIO EP-I 26.08.2026**

**VAISHNAW-TRAIN ROUTES**

Union Minister of Railways Ashwini Vaishnaw has said that Indian Railways is moving towards four-laning the entire high-density railway routes. In a social media post, Mr Vaishnaw said that there are seven high-density routes spread over nearly 11 thousand kilometres and carry a major share of the country's rail traffic. The seven high-density routes are, Delhi-Howrah, Howrah-Chennai, Chennai-Mumbai, Mumbai-Delhi, Delhi-Chennai, Mumbai-Howrah and Delhi-Guwahati. Mr Vaishnaw said these routes accounts for around 41 percent of railway traffic while covering 16 percent of the railway network. The Minister said that the expansion of these routes is significant as it will help create more capacity across the network and support the future growth of passenger and freight traffic. He also underlined the environmental and economic advantages of rail transport over road transport. Mr Vaishnaw said that under the leadership of Prime Minister Narendra Modi, the four-laning of these key routes is part of a larger effort to build a railway network with greater capacity, lower transport costs and cleaner mobility.

**BYTE-ASHWINI VAISHNAW**

**ANAND/RISHU/1914**

**TRIPTI::ANJALI MP-I 27.08.2026**

**GUJ - AMIT SHAH**

Union Home and Cooperation Minister Amit Shah will visit Gujarat today. He will attend the 72nd Convocation of Gujarat Vidyapith and chair a review meeting regarding preparations for the upcoming Olympic and Commonwealth Games in Ahmedabad. More from our correspondent:

**[ V/C - APARNA]**

***Union Home Minister Amit Shah will begin his day by inaugurating the newly constructed 'Het Ni Haveli' lake at Dudhala, in Amreli district, developed by the Hari Krishna Foundation. Later, Mr Shah will chair a high-level review meeting at the Circuit House Annexe in Ahmedabad to assess preparations for the upcoming Olympic and Commonwealth Games. In the afternoon, the Home Minister will grace the 72nd Convocation Ceremony of Gujarat Vidyapith as the Chief Guest and address the students. The Minister is also scheduled to attend RV Patel Pharminnova Awards 2026 organised by Troika Pharmaceuticals in Thaltej, followed by a 'Lok Darbar' at Bopal in the Ghatlodia constituency to interact with residents.***

***Aparna Khunt, Akashvani News, Ahmedabad.***

**APARNA KHUNT, MAIL, AHMEDABAD, 0532**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Bihar, Chhattisgarh, Jharkhand, Kerala, Mahe, Sub Himalayan West Bengal and North Eastern parts of India during the next two days. Talking to the media, IMD senior Scientist Dr Naresh Yadav said that due to formation of low pressure area, heavy rainfall is also expected over south Uttar Pradesh and North West Madhya Pradesh tomorrow. He added that very light to light rainfall is also likely to prevail over the National Capital Region - Delhi tomorrow.

**BYTE- DR NARESH YADAV**

The weather department has also forecast thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar

Islands, Andhra Pradesh, Tamil Nadu, Puducherry and Karaikal during the next two days.

**<><>SAUMYA/AMAN/2022**

**SANJIO EP-I 26.08.26**

**PM MODI-NEPAL PM**

Prime Minister Narendra Modi today spoke to his Nepalese counterpart Balendra Shah and conveyed condolences on the loss of lives due to the floods in Nepal. In a social media post, Mr Modi said, the people of India stand in solidarity with their sisters and brothers in Nepal at this difficult time. He said, India is ready to provide all possible humanitarian assistance to Nepal. The Prime Minister said, our teams are coordinating closely on rescue and relief efforts.

**<><>ANUPAM/1659**

**SANJIO EP-I 26.08.2026**

**PRALHAD JOSHI- MEETING**

Union Education Minister Pralhad Joshi today held a meeting with senior officials of Department of Higher Education and Department of School Education and Literacy in New Delhi to take stock of the progress on the directions issued and review the implementation of ongoing initiatives. In a social media post, Mr Joshi emphasised the need for timely execution and effective follow-up, with a continued focus on strengthening the education system at every level.

**<><>SAUMYA/ANUPAM/1815**

**SANJIO EP-I 26.08.2026**

**PREZ-NEPAL**

President Droupadi Murmu has conveyed sympathies to Nepalese President Ramchandra Paudel and the people of Nepal on the devastation

caused by the flash floods today. In a social media post, the President expressed solidarity with Nepal at this difficult hour. President Murmu said that India stands ready to support the relief and rescue efforts of the Nepal Government for those affected by this calamity.

**<><>RISHU/AMAN/1913**

**SANJIO EP-I 26.08.26**

**VP- NEPAL**

Vice President CP Radhakrishnan today expressed grief over the loss of lives and devastation caused by the flash floods in Nepal. In a social media post, Mr Radhakrishnan conveyed his condolences to the bereaved families and prayed for the speedy recovery of those injured. He also prayed for the safe and swift rescue of all those who are missing. Mr Radhakrishnan said that thoughts of the people of India are with the people of Nepal during this difficult hour.

**<<<>>> SHIVANG/1750**

**TRIPTI MP-II**

**27.08.2026**

**REV. MORN. NEPAL FLOOD**

In Nepal, nearly 160 people have been killed and over 750, including 1 hundred 33 Indian nationals, remain missing after a massive flash flood swept through central Nepal yesterday. Originating in Tibet, the flood devastated several towns and villages, washing away critical bridges, and crippling a dozen hydropower projects. Nepal Foreign Minister Shisir Khanal told the parliament that an earthquake hit the Tibet region at 8:37 am (local time) and the flash floods were reported three minutes later, suggesting a glacial outburst due to tremors, which triggered the floods.

Nepal's National Disaster Risk Reduction and Management Authority said, the massive flood entered the Trishuli River through the Bhote Koshi in Timure, a border-town in Rasuwa district, due to the rockslide and swelling of the Lhende River situated along the Nepal-Tibet border. It then spread along the river course to other districts like Nuwakot, Chitawan, Gorkha, Tanahu and Nawalparasi East, covering areas ranging to nearly 2 hundred kilometres from the capital Kathmandu.

The Nepal Police in a social media post said, 157 people died in the flash flood. The Nepal government said, around 500 people were missing.

According to China's state-run news channel, 3 people were dead and 2 hundred 65 were missing on the Chinese side of the border.

Videos from the affected areas showed a powerful surge of muddy water, rocks and debris sweeping through the border region. Offcials said that around 100 people have been rescued from different parts of the affected areas. Of them, 30 are undergoing treatment at Tribhuvan University Teaching Hospital in Kathmandu.

**KAUMUDEE/PTI/0517**

**PM-JAYANT SINGH**

Union Skill Development and Entrepreneurship Minister Jayant Singh today met Prime Minister Narendra Modi and discussed variety of issues, from skill competitions, outcome based finance to agriculture. In a social media post, Mr Singh said that the Prime Minister stressed on thinking creatively on solutions and matters of policy and the positive impacts when jan bhagidari is secured towards good governance.

**BIHAR HIGH ALERT - FLOODS**

Bihar has stepped up flood preparedness following flash floods in Nepal and the possibility of a sudden rise in the water level of the Gandak River. Six districts of the state - West Champaran, East Champaran, Gopalganj, Saran, Muzaffarpur and Vaishali - have been placed under heightened vigilance along the Gandak river system. Besides, District Magistrates of Sitamarhi, Sheohar and other districts have also been directed to keep a close and continuous watch on the situation.

People living in low-lying areas of Bagaha in West Champaran and Vaishali district have been urged to move to safer places at the earliest. In view of the possibility of increased water flow in the Gandak River, an NDRF team has been deployed in Gopalganj and Bettiah, while another team has been kept on standby in Muzaffarpur.

Chief Minister Samrat Chaudhary said that a high-level team has been constituted to closely monitor the situation.

**BJP-CONGRESS**

BJP has alleged that women's empowerment is merely an election slogan for the Congress party and its senior leader Rahul Gandhi. Addressing a press conference in New Delhi today, BJP leader Bansuri Swaraj said that the central government had introduced the Nari Shakti Vandan Adhiniyam in the Lok Sabha with the objective of empowering women. She alleged that the Congress opposed the legislation and obstructed its passage in the House.

She further questioned Mr Gandhi over the absence of women ministers in the Congress ruled governments of Himachal Pradesh and Karnataka.